# డాక్టర్ భానుమతి భర్త శ్రీ పి. ఎస్. రామకృష్ణారావు అస్తమయం



"విప్రనారాయణ, బాటసారి, వివాహబంధం" వంటి ప్రతిష్టాత్మకమైన చిత్రాలకు ప్రతిభావంతంగా దర్శకత్వం వహించిన ప్రముఖ నిర్మాత, భరణీ స్టూడియోస్ అధినేత శ్రీ పాలువాయి శ్రీ రామకృష్ణారావు (68) సెప్టెంబర్ 4న అమెరికాలోని న్యూజెర్సీలో కాలధర్మం చెందారు. జూలైలో ఈయన చికిత్స నిమిత్తం సతీమణి భానుమతితో అమెరికా వెళ్లారు.

శ్రీ రామకృష్ణారావు 12-10-1918న కర్నూలులో జన్మించారు. అక్కడ, మదనపల్లి, బందరులో విద్యాభ్యాసం చేశారు. తర్వాత హెచ్. ఎం. రెడ్డిగారి రోహిణీ సంస్థలో రెప్రెజెంటిటివ్‌గా, ఎడిటర్‌గా పని చేశాక స్టార్ కంబైన్స్ వారి "కృష్ణప్రేమ" చిత్రానికి సహకార దర్శకునిగా పని చేస్తున్నప్పుడు ఆ చిత్రంలో నాయికగా నటిస్తున్న భానుమతిని ప్రేమించి, 1943 ఆగస్టు 8న పరిణయమాడారు. వీరి ఏకైక పుత్రుడు డాక్టర్ భరణీ ఇప్పుడు అమెరికాలో సర్జన్‌గా ఉంటున్నారు. కుమారుని పేరిట భరణీ పిక్చర్స్ సంస్థను నెలకొల్పి, స్వీయ దర్శకత్వంలో తొలిసారిగా "రత్నమాల" చిత్రం నిర్మించారు అనంతరం 1950లో భరణీ స్టూడియోస్ నిర్మించారు.

"లైలామజ్ను, ప్రేమ, విప్రనారాయణ, చింతామణీ, చక్రపాణి, బాటసారి, వరుడు కావాలి వివాహబంధం, గృహలక్ష్మి", ఇతర సంస్థలకు "బ్రతుకు తెరువు, అనుబంధాలు, శభాష్ రాజా ఆత్మబంధువు" చిత్రాలు డైరెక్ట్ చేశారు.

"అమెరికాకు ఇద్దరంగా వెళ్లాం. సెప్టెంబర్ 20న ఒంటరిగా తిరిగొస్తున్నాను. 'బాస్' ఇక లేరు", విలపిస్తూ న్యూజెర్సీ నుంచి ఫోన్‌లో భానుమతి తెలియజేశారు.

(జి. పి. జి.)



"తేనె మనసులు"లో సుహాసిని




మిరు ఆ పాత్రలో నటించలేదు, జీవించా రట - అందువలన మికు ఉత్తమనటి అవార్డు రావటానికి అవకాశం లేదట!

## కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో బాలకృష్ణ "సామ్రాట్"

"సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకు ప్రతి నెల 1-10 తేదీల మధ్య జరిగే షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది. మరో విశేషం - గణేష్‌పాత్రో నా పిక్చర్‌కి మొదటి సారిగా డైలాగ్‌లు రాస్తున్నారు" అన్నారు కె. రాఘవేంద్రరావు. ఈయన దర్శకత్వంలో దేవీ కమల్ మూవీస్ అధినేత కె. సి. శేఖర్‌బాబు నిర్మిస్తున్న పై చిత్రంలో బాలకృష్ణ, విజయశాంతి, రావుగోపాలరావు, గొల్లపూడి మారుతీరావు, సుధాకర్, రాజేష్, నూతన్ ప్రసాద్, వేలు, అరుణ, వై. విజయ, రమాప్రభ, నిర్మల వగైరా తారాసందోహం. గణేష్ పాత్రో మాటలు, వేటూరి గీతాలు, చక్రవర్తి సంగీతం, కె. ఎస్. ప్రకాష్ ఛాయ, తోట తరణి శిల్పం, సలీం నృత్యాలు, కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పు తెరవెనుక హంగులు.

## ఎ. ఎన్. ఆర్ తో సురేష్ ప్రొడక్షన్స్ "గురుబ్రహ్మ"

"ఆగస్టు 21 నుంచి నెలాఖరు వరకు అన్నపూర్ణా స్టూడియోలో మొదటి షెడ్యూల్ జరిగింది," అన్నారు డి. రామానాయుడు. ఈయన నిర్మిస్తున్న సురేష్ ప్రొడక్షన్స్ "గురుబ్రహ్మ" చిత్రంలో ఎ. ఎన్. ఆర్. చంద్రమోహన్, దగ్గుబాటిరాజా, శరత్‌బాబు, రాజేష్, సత్యనారాయణ, వేలు, రాళ్లపల్లి, శారద, రజని, రాజ్యలక్ష్మి, మాధవి, ప్రభ, తులసి ఆదిగా గల వారు పాల్గొంటున్నారు. శ్రీనివాస చక్రవర్తి కథకు పరుచూరి సోదరులు సంభాషణలు రాశారు. వేటూరి గీతాలు, చక్రవర్తి సంగీతం, రఘు ఛాయ, మార్తాండ్ కూర్పుతో బోయిన సుబ్బారావు దర్శకుడు. □